వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 23 నవంబర్ 2022


## ఇరువురు పోస్టల్ ఏజెంట్లు అరెస్ట్ : రూ.5.35లక్షలు స్వాధీనం



**కమలాపురం, నవంబరు 22, ప్రభాతవార్త:**

ప్రజలను మోసగించి తప్పించుకొని తిరుగుతున్న పోస్టల్ ఏజెంట్లను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.5.35లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు కమలాపురం ఎస్సై చిన్న పెద్దయ్య తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. పోస్టల్ ఏజెంట్‌గా ఉన్న ఏనుగుల రవికిశోర్ కమలాపురం పోస్టాఫీసులో ఎస్ఏఎస్‌గా, ఏనుగుల అనురాధలు పని చేశారు. వారు ప్రజలనుంచి డబ్బులు తీసుకొని వారి వారి ఖాతాలలో జమ చేయాల్సి ఉంటుంది. కానీ ఆ డబ్బులు జమ చేయకుండా మోసగించారు. ప్రజల నుంచి సుమారు రూ.25లక్షలు మేరకు మోసానికి పాల్పడినట్లు తెలిపారు. ఈ మేరకు అందిన సమాచారం మేరకు కమలాపురం క్రాస్‌రోడ్డు వద్ద వారిని అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుంచి 5.35 లక్షలు స్వాధీనం చేసి కేసు నమోదు చేశామన్నారు.

## అదృశ్యమైన విద్యార్థి తెలుగు గంగ కాలువలో మృతి



తెలుగు గంగ కాలువలో లభ్యమైన మృతదేహం.

**బ్రహ్మంగారి మఠం, నవంబరు 22**

**ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని అంబేద్కర్ సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియేట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి అర్య దీక్షిత్ (18) ఆదివారం అదృశ్యమైనట్లు తెలిసింది. మంగళవారం వరకు అదృశ్యమైన విద్యార్థి ఆచూకీ దొరకకపోవడం విచారకరం అని కలసపాడు మండలం కొండపేట గ్రామం తెల్లపాడు సమీపంలోని తెలుగు గంగ ఎడమ కాలువలో విగత జీవిగా ఉన్న మృతదేహాన్ని అక్కడి స్థానికులు గుర్తించి బయటికి తీసి బ్రహ్మంగారి మఠం పోలీసు సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ విద్యా సాగర్ సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహానికి పంచనామా నిర్వహించి, మృతుని బంధువులకు సమాచారం అందించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బద్వేలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విద్యా సాగర్ తెలిపారు. (మిగతా IIవ పేజీలో)

# పదో తరగతి పరీక్షలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- విద్యాశాఖాధికారుల సమీక్షలో జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు**





**కడప ఎడ్యుకేషన్, నవంబరు 22, ప్రభాతవార్త:**

మనబడి నాడు-నేడు అభివృద్ధి పనుల్లో వైఎస్ఆర్ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలవడంతో పాటు ఈ విద్యా సంవత్సరం పదో తరగతి పరీక్ష ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో విద్యాశాఖాధికారులతో ఆయన ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, కార్యాచరణపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శిక్షణ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా విద్యాశాఖాధికారి దేవరాజు, జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డి, విద్యాశాఖాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించడంతో పాటు వారిలో మానసిక వికాసం, నైపుణ్యం, నైతిక విలువలను పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించి విద్యార్థుల్లో చదువుపై మక్కువ పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యంపై కూడా ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి యొక్క ఆరోగ్య సామర్థ్యం, ఎత్తు, బరువు ప్రమాణాలను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వారి సాధారణ ఆరోగ్య సామర్థ్యాన్ని బట్టి మూడు రకాలైన గ్రీన్, బ్లూ, రెడ్ కార్డులను విద్యార్థులకు అందించాలన్నారు. విద్యార్థుల విద్య, ఆరోగ్యంతో పాటు కౌమార బాలికల పర్సనల్ కేర్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరం పదో తరగతి పరీక్షలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. త్వరితగతిన పదో తరగతి విద్యార్థులకు సిలబస్ పూర్తి చేసి రివిజన్ కూడా చేపట్టేలా విద్యాశాఖాధికారులు చొరవ చూపాలన్నారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రంలోనే వైఎస్ఆర్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ, సమగ్ర శిక్ష వయోజన విద్య, అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి అనుసంధాం హుళక్కేనా...?

**-వ్యవసాయినిక అనుసందానం చేయని పాలకులు!**

**-నేతల హామీలు నీటిమీద బుడగలు!!**





**రాయచోటి.నవంబర్ 22 ప్రభాతవార్త**

ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసందానం చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హామీల వర్షం కురిపించాయి. ఎని న్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి ఎన్నికల అనంతరం విస్మరించారు. వామపక్ష అనుబంద కార్మిక సంఘాలు పెద్దఎత్తున ఆందోళన చేయడం కూలీలకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేసిన నేపద్యంలో 2006లో ఆనాటి యుపిఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించింది. ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంతాలలో కూలీలకు పనలు కల్పిస్తుండగా రైతులకు మాత్రం కూలీలు లేక ఇబ్బందులు పడుతున్నారు. మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం వ్యవసాయానికి అనుసందానం చేస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హామీల వర్షం కురిపించాయి. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి ఎన్నికల అనంతరం ఉపాధి పథకాన్ని వ్యవసాయానికి అనుసందానం చేయకుండా విస్మరించారు. ఏడాదిలో కనీసం వందరోజులు పాటు గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు పనులు కల్పించాలని పథకంలో నిర్ణయించారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఉపాధి జాబ్‌కార్డు ఇవ్వడంతో పాటు వారికి ఏడాదిలో 100 రోజులు పని కల్పించాలని ఉపాధి జీవోలు స ్పష్టంగా పేర్కొన్యానరు. జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంతాల్లోనే అమలు చేస్తున్నారు. ఉపాధి హామీ పథకానికి వ్యవసాయ కూలీలతో పాటు సన్న చిన్న మద్యతరగతి రైతులు సైతం ఉపాధి హామీలో పనులు చేసేందుకు పేరు నమోదు చేసుకుని జాబ్ కార్డు తీసుకుని ఉపాధి పొందుతున్నారు. ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంతాలలో కూలీలకు పనులు కల్పిస్తుండగా రైతులు మాత్రం కూలీలు లేక ఇబ్బందులు పడుతున్నారు.

**ఉపాధి హామీతో వ్యవసాయానికి దూరమవుతున్న కూలీలు:**

జాతీయ ఉపాధి హామీ పథకం ప్రారంభం కాకముందు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులకు విస్తారంగా కూలీలు దొరికే వారు వరినాట్లు సీజన్ వరి కోతల సీజన్ మినహాయిస్తే మిగిలిన సమయంలో కూలీల సమస్య తలెత్తకపోయేది. ఒకే సీజన్‌లో ఒకేసారి వరినాట్లు వేయడం వరి కోతలు కోయడంతో కూలీల సమస్య తలెత్తుతుండేది. ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పనులు దొరకని రోజుల్లో మాత్రమే వంద రోజులు పని కల్పించాల్సి ఉంటుంది. కాని వ్యయసాయ పనులు సీజన్‌లలోనే ప్రభుత్వం ఉపాధి హామీ పనులను కొన సాగించడం వల్ల కూలీల కొరత తలెతు్తతున్నది. కూలీలు ఉపాధి పనులు వైపు మొగ్గుచూపి వ్యవసాయ పనులుకు కూలీలు రైతులుకు దొరకడం లేదు, దీంతో వ్యవసాయానికి కూలీలు సమస్య తలెత్తుతోంది.

**నీటి మీద బుడగల్లానే ప్రభుత్వ హామీలు:**

ఉపాధి హామీ పథకంతో గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ రంగానికి కూలీల సమస్య తలెత్తుతుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాయి. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసందానంగా చేసినట్లయితే కూలీల సమస్య తీరుతుందని గుర్తించారు. ఉపాధి హామీ పథకం ద్వారానే వ్యవసాయ పనులను కొనసాగించినట్లయితే ప్రభుత్వం 50 శాతం డబ్బులు చెల్లిస్తే మిగిలిన 50 శాతం డబ్బులను వ్యవసాయ పనులకు వినియోగించుకున్న రైతులు ఇస్తారు. ఈ విషయంపై క్షేత్రస్థాయిలో చర్చలు జరిగాయి. దాదాపుగా అన్ని వర్గాల నుంచి ప్రజాభిప్రాయ సేకరణ కూడా చేశారు. తప్పనిసరిగా ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసందానం చేస్తేనే వ్యవసాయ రంగంలో కూలీలు కొరతలు నివారించడంతో పాటు 365 రోజుల పాటు కూలీలకు ఉపాధి కూడా లభిస్తుంది.

# ప్రజల అభ్యున్నతే జగన్ ప్రభుత్వ లక్ష్యం

**ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష**





**కడప, నవంబర్ 22 ప్రభాతవార్త :**

ప్రజల అభ్యున్నతి కోసమే అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని దీవించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. మంగళవారం నగరంలోని 11 వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ శ్రమతి కె. శ్రీలలిత, డివిజన్ ఇంచార్జ్ కె. భాస్కర్ ఆధ్వర్యంలో భాగ్యనగర్ కాలనీ సచివాలయం- 2 పరిధిలోని క్రొత్త హీరో హొండా షో రూం, సూర్య హాస్పిటల్ లైన్, మసీదు వీధులలో ని పలు ప్రాంతాలలో పర్యటన. 64 వ రోజు న "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి.. ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. పథకాల లబ్ది సమాచారంతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నవారు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు రెఫర్ చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని.. ఉపముఖ్యమంత్రి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు సంతృప్త స్థాయిలో అందడం.. జగన్ మోహన్ రెడ్డి పారదర్శక పాలనకు అద్దం పడుతోందన్నారు. కార్యక్రమంలో... ప్రతి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై లబ్దిదారుల మనోభావాలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రితో పాటు నగర 11 వ డివిజన్ కార్పొరేటర్ శ్రమతి కె. శ్రీలలిత, డివిజన్ ఇంచార్జ్ కె. భాస్కర్, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రమణ రెడ్డి, వైకాపా నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, షేక్ మహమ్మద్ షఫీ, నాయకురాళ్లు, వివిధ కార్పొరేషన్ ల ఛైర్మన్ లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా సిఎం పర్యటన ఏర్పాట్లు చేయాలి

**హెలిప్యాడ్, బహిరంగసభ వద్ద పటిష్టమైన ఏర్పాట్లు**





జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎంపి, ఎమ్మెల్యేలు, సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న అధికారులు

**మదనపల్లె, నవంబర్ 22 ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మదనపల్లె పర్యటనకు సంబంధించి ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీషా అధికారులను ఆదేశించారు. జగనన్న విద్యాదీవెన నాల్గవ విడుత నిధులు విడుదల సందర్భంగా మదనపల్లెకు విచ్చేస్తున్న సిఎం పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లులో భాగంగా మంగళవారం జిల్లాకలెక్టర్‌తో పాటు ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు, ఎంపిలు మిదున్‌రెడ్డి, రెడ్డయ్య, ఎమ్మెల్యేలు నవాజ్‌బాషా, చింతల రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, జేసి తమీమ్‌అన్సారియా, బిటికళాశాలలోని హెలిపాడ్ పనులు, టిప్పుసుల్తాన్‌లో జరిగే బహిరంగసభ ప్రాంతాలను విస్తృతంగా పరిశీలించారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సిఎం పర్యటన ఏర్పాట్లకు సంబంధించి డ్వాక్రామహిళలు, తల్లులు, విద్యార్థుల మొబిలైజేషన్, ఆహారం, తాగునీరు, పారిశుద్ధ్యం, పార్కింగ్, విద్యుత్, వైద్యం, అగ్నిమాపకం ప్రజలు అర్జీల స్వీకరణ తదితర అంశాలలో అధికారులతో కలెక్టర్, జేసిలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ ఎంఎస్.మురళి, కోదండ రామిరెడ్డి, రంగస్వామి, విద్యుత్, వైద్యం, ట్రాన్స్‌కో, అగ్నిమాపక, ఆర్టీసి, తహశీల్దార్, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి పర్యటన వాయిదా..?

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 25న అన్నమయ్యజిల్లా మదనపల్లెకు విద్యాదీవెన నాలగవ విడత నిధులు విడుదల చేసేందుకు హాజరు కావాల్సి ఉంది. అయితే ఈ పర్యటన తుఫాన్ ప్రభావంతో భద్రతా కారణాల రిత్యా ఈనెల 29 లేదా 30వ తేదికి తాత్కాలిక వాయిదా పడినట్లు రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే నవాజ్‌బాషాలు తెలిపారు.

## జగనన్న హౌసింగ్ కాలనీ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**కలెక్టరు విజయ్‌రామరాజు, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి**



అధికారులతో సమావేశమైన ఎంపీ, కలెక్టరు.

**పులివెందుల, నవంబరు 21, ప్రభాతవార్త :**

పులివెందులలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జరుగుతున్న జగనన్న హౌసింగ్ కాలనీ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు విజయ్‌రామరాజు, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలు పేర్కొన్నారు. పులివెందులలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో మంగళవారం హౌసింగ్ నిర్మాణ పనులకు సంబంధించి రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి, అధికారులతో వారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న కాలనీ నిర్మాణ పనుల్లో వేగాన్ని పెంచాలని, మౌలిక వసతులైన తాగునీరు, డ్రైనేజి తదితర విషయాలపై చర్చించారు. మోడల్‌టౌన్‌లో భాగంగా పులివెందులలో జరుగుతున్న అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టరు విజయ్‌రామరాజు అన్నిశాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ 26అంశాలకు సంబంధించి పనులు ఏ దశలో ఉన్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ బస్టాండు, నగరవనం, సిటీసెంటర్, రింగ్‌రోడ్డు, ఉలిమెళ్ల చెరువు, తదితర అభివృద్ధి పనులపై ఆయన ఆరా తీశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, పూర్తి కావల్సిన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, పురపాలిక ఛైర్మన్ వరప్రసాద్, ఆర్డీవో వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డి, తహసీల్దారు మాధవకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## వసతిగృహాలు ఆకస్మిక తనిఖీ

**ఏబిసిడబ్ల్యువో జ్యోతి**



విద్యార్థులను విచారిస్తున్న ఏబిసిడబ్ల్యువో జ్యోతి.

**బద్వేలు, నవంబరు 22 ప్రభాతవార్త :**

స్థానిక బీసి హాస్టల్‌తో పాటు పలు హాస్టళ్ళను ఏబిసిడబ్ల్యువో జ్యోతి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అందులో భాగంగా పార్వతీపురం బీసి హాస్టల్, బద్వేలు పట్టణంలోని సిద్దవటం రోడ్‌లో గల బీసి హాస్టల్, సిద్దవటం కళాశాల గర్ల్స్ హాస్టల్, అట్లూరు బాలుర వసతిగృహాలను ఏబిసిడబ్ల్యువో జ్యోతి ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వసతిగృహాలలోని రికార్డులను పరిశీలించి, అక్కడ మెనూ ప్రకారం సక్రమంగా భోజనం అందిస్తున్నారా? లేదా? అని విద్యార్థినీ, విద్యార్థులను అడిగి తెలుసుకొని భోజనాలు ఏ విధంగా ఉన్నాయని పరిశీలించారు. మెనూ ప్రకారం సక్రమంగా పెడుతున్నారా? లేదా? అని పిల్లలను విచారించారు. అనంతరం వంట గదిలోకి వెళ్ళి వంటలు ఏ విధంగా ఉన్నాయని పరిశీలించడం జరిగింది. అంతే కాకుండా 10వ తరగతి పిల్లలను, ఇంటర్మీడియేట్ పిల్లలను బుక్స్ తీసి అడిగి మరీ చదివించి వారికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం సిద్దవటం బీసి గర్ల్స్ హాస్టల్ వార్డన్ లక్ష్మీదేవిని విద్యార్థులకు అందిస్తున్న మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అన్ని హాస్టళ్ళలోని రికార్డులను పరిశీలించి, పిల్లల సంఖ్య ఎంత వరకు ఉన్నారని తనిఖీ చేశారు. 10వ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా వార్డన్లు ప్రసాద్, నాయక్, లక్ష్మీదేవి, నిర్మల, జాకోబ్ చొరవ చూపాలని ఏబిసిడబ్ల్యువో జ్యోతి సూచించారు.



రికార్డులను పరిశీలిస్తున్న ఏబిసిడబ్ల్యువో జ్యోతి.

## రాజంపేట మున్సిపాలిటికి అమృత్ పథకం ద్వారా నిధుల మంజూరుకు అనుమతి

**40 కోట్లతో పైపులైన్ల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు - 100 కోట్ల నిధుల కోసం త్వరలోనే సిఎంను కలుస్తాం**

**ఎమ్మెల్యే మేడా, మున్సిపల్ ఛైర్మన్ పోలా**



రాజంపేట మున్సిపల్ పాలకవర్గ సమావేశంలో మాట్లాడుతున్న మేడా మల్లికార్జునరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి

**రాజంపేట అర్బన్, నవంబరు 22 ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వ పథకమైన అమృత్ ద్వారా రాజంపేట మున్సిపాలిటికి నిధులు మంజూరుకు అనుమతి లభించింది. ఈ మేరకు రాష్ట్ర పురపాలకశాఖ కమిషనర్ ఆదేశాలతో రాజంపేట మున్సిపాలిటిలో 40 కోట్ల వ్యయంతో గతంలో పంచాయతి హయాంలో వేసిన పైపులైన్ల స్థానంలో కొత్తగా పైపులైను ఏర్పాటుకు 40 కోట్ల వ్యయంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. అంతేగాకుండా సిఎం హామీ ఇచ్చిన మేరకు 100 కోట్ల నిధులు మంజూరుచేయాలని త్వరలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలవనున్నట్లు ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డిలు వెల్లడించారు. మంగళవారం మున్సిపల్ పాలకవర్గ సమావేశం ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటికి మంజూరవుతున్న నిధులతో పాటు సిఎం ద్వారా ప్రత్యేక నిధులను కేటాయించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. అదనపు నిధులు వస్తేనే మున్సిపాలిటి సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అందుకే మదనపల్లెకు రానున్న సిఎంను కలిసి నిధులు విడుదల చేయాలని కోరతామన్నారు. మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి మున్సిపాలిటి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ముందుజాగ్రత్తగా పలు ప్రతిపాదనలు సిద్ధం చేయడమేగాకుండా వివిధ శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడి ప్రజలకు అవసరమైన పనులను చేపడుతున్నారని పేర్కొన్నారు. ఇటీవలే మున్సిపాలిటి పరిధిలో కంపోస్టు యార్డుకు, ప్లాంట్ ఏర్పాటుకు, స్మశానానికి రెవెన్యూ అధికారులతో చర్చించి స్థలం కూడా కేటాయించేలా చర్యలు తీసుకొన్నారని వివరించారు. మున్సిపాలిటికి ఇంటి పన్ను పేరుమార్పుకు సంబంధించి మ్యూటేషన్ ఫీజు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ మార్కెట్ విలువపై ఒక్కశాతం వసూలు చేసేందుకు కౌన్సిల్‌లో ప్రస్తావించారు. అయితే ఒక్క శాతం ప్రజల మీద భారం పడుతుందని, తగ్గించాలని 15వ వార్డు కౌన్సిలర్ కూండ్ల వెంకటరమణారెడ్డి కోరారు. ఈ మేరకు 0.5 శాతం తగ్గించి అమలు చేసేలా కౌన్సిల్ ఆమోదించింది. మున్సిపాలిటి పారిశుద్ధ్యం పనులు చేపట్టేందుకు అదనంగా కార్మికుల ఏర్పాటుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సిఎం హామీ మేరకు 100 కోట్ల వ్యయంతో వివిధ పనులు చేపట్టేందుకు డిపిఆర్‌లు పూర్తిస్థాయిలో సిద్ధమైనట్లు మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి (మిగతా IIవ పేజీలో)

## రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడుగా ఇరగంరెడ్డి తిరుపాలరెడ్డి నియామకం



వార్త IV వ పేజీలో

## పేదలకు సంక్షేమ పథకాలు అందజేయడమే ధ్యేయం

**ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి**



వార్త IIIవ పేజీలో

## వాటర్‌షెడ్ల అభివృద్ధికి ప్రణాళికలు : జెఈ

**తంబళ్లపల్లె, నవంబరు 22, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె మండలంలోని 10 వాటర్ షెడ్లలో అభివృద్ధి పనులకు వాటర్ షెడ్ ఛైర్మన్ల సహకారంతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వాటర్ షెడ్ జేఈ సురేష్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాటర్ షెడ్ పనులలో నీటి పరివాహక ప్రాంతాల్లో నీటి నిలువ పనులు నీటి తొట్టెలు, గల్లీ, చెక్కులు నిర్మాణంతో పాటు వాటర్ షెడ్ పరిధిలోని సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలకు సోలార్ విద్యుత్తు ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. సోలార్ యూనిట్ సచివా లయానికి రూ.3.60లక్షలు రైతు భరోసా కేంద్రానికి రూ.2.32లక్షలు ఖర్చుతో ప్రతిపాదనలు కలెక్టర్‌కు పంపనున్నట్లు చెప్పారు. గ్రామీణ పశువుల ఆసుపత్రిలో పశువుల వైద్యానికి ఉపయోగించే బోనులను ఏర్పాటుకకు కృషి చేస్తామన్నారు. త్వరలో నిధులు మంజూరు అనంతరం వాటర్ షెడ్ ఛైర్మన్ల ఆధ్వర్యంలో పనులు ప్రారంభమవు తాయన్నారు.

## బీజేవైఎం రాజంపేట పార్లమెంటు జిల్లా అధ్యక్షులుగా పురుషోత్తం

**పీలేరు, నవంబరు 22 ప్రభాతవార్తః**



రాజంపేట పార్లమెంటు బీజేవైఎం జిల్లా బీజేవైఎం అధ్యక్షులుగా నిమ్మనపల్లె పురుషోత్తంను బీజేపీ రాజంపేటపార్ల మెంటు జిల్లా అధ్యక్షులుగా ఎ.వి.సుబ్బా రెడ్డిని నియమించడం జరిగింది ఈసందర్భంగా నిమ్మనపల్లె పురుషోత్తం మాట్లాడుతూ బీజేవైఎంరాజంపేట పార్లమెంటు జిల్లా అధ్యక్షులునిగా నన్ను, నియమించిన బీజేపీ జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు కేతినేని సురేంద్రమోహన్ నా నియామకంకు అన్ని విధాల సహకరిం చినరాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి పులి నరేంద్ర కుమార్ రెడ్డి,నాగిరెడ్డెమ్మ, గోపాల్‌రెడ్డి, బండి ఆనంద్‌లకు జిల్లా పార్టీ నాయకులందరికి నా హదయపూర్వక ధన్యవాలు తెలయ జేస్తున్నాను. బాజాపా క్రమశిక్షణ కలిగిన పేద బడుగు బలహీన వర్గాల పార్టీఅని నా నియామకానికి సహకరించిన వారికి కతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి నాకు ఈపదవి ఇచ్చిన వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానన్నారు.

## జాబ్ మేళాకు 13 మంది ఎంపిక

**పీలేరు, నవంబరు 22, ప్రభాతవార్తః**



స్థానిక సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన జాబ్‌మేళాలో 13 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.సుధాకర్‌రెడ్డి తెలిపారు. జాబ్ మేళా కు 50 మంది అభ్యర్థులు హాజరుకాగా వీకేర్ ఫ్యామిలీ కంపెనీ(చెన్నై ) ప్రతి నిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపికైన అభ్యర్థులకు మూడు నెలలు ట్రైనింగ్ నిర్వహించి వారికి మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ట్రైనింగ్ పూర్తి చేసిన వార్కిఇ నెలకు రూ. 14000 వేతనం, అలవెన్సులు పొందచ్చునన్నారు. కార్యక్రమ ంలో వీకేర్ కంపెనీ ప్రతినిధులు మోహన, సుహీల్, వైస్ ప్రిన్సిపల్ శివరామిరెడ్డి, జేకేసీ కో-ఆర్డినేటర్ సంధ్యా ఆధూరి, అధ్యాపకులు నారాయణస్వామి, జేకేసీ మెంటార్ సాయబాబు పాల్గొన్నారు.

## పేదలకు సంక్షేమ పథకాలు అందజేయడమే ధ్యేయం

**వాల్మీకిపురం, నవంబరు 22 ప్రభాతవార్తః**



పేదలందరికి సంక్షేమ పథకాలు అందించడమే ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఇరానీ కాలనీ, అగ్నిబాధిత కాలనీ, పింగానీ ఫ్యాక్టరీ ప్రాంతాలలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడప ప్రభుత్వ కార్యక్రమంలో ప్రభుత్వ సమస్యలను తెలుసు కుని వారి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసు కున్నారు. వద్దులను, వితంతువులు, పెన్షన్‌దార్లను ఇచ్చిన అర్జీలను పరిశీలించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీలో నిరుపేదలు ఇచ్చిన అర్జీలను దష్టిలో పెట్టుకుని ఇల్లు లేని వారికి పట్టాలు మంజూరు చేయాలని తహశీల్దారును ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యులు చింతల శివానందరెడ్డి, ఉప సర్పంచి కేశవ రెడ్డి, ఆర్‌బీకే ఛైర్మన్ నీళ్ల భాస్కర్, మైనారిటీ నాయకులు కలీమ్, శ్రీధర్ రాయల్ వివిధ శాఖల అధికారులు వలం టీర్లు, సచివాలయ సిబ్బంది వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుస్తక పఠనంతో ఎంతో పరిజ్ఞానం

**వాల్మీకిపురం, నవంబరు,ప్రభాతవార్త 22ః**



ప్రతి విద్యార్థి కూడా పుస్తక పఠనం అలవర్చుకోవడం ద్వారా ఎంతో పరిజ్ఞానం పెంపొందించుకోవచ్చునని వాల్మీకిపురం పీవీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం అమరనాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పాఠశాలలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి విజేత లకు బహుమతులు ప్రధానం చేశారు. ప్రతి విద్యార్థి కూడా గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రార్యమంలో జిల్లా సైను ్స కో-ఆర్టి నేటర్ రవీంద్రరెడ్డి, ఉపాధ్యాయులు పురు షోత్తం, మాండవ్యరెడ్డి, భాస్కర్‌రెడ్డి, హైమావతిదేవి, శంకర, చంద్రశేఖర్, నాగసులోచన, విద్యార్థులు పాల్గొన్నారు.

## 25న వాహనాల వేలం

**వాల్మీకిపురం,నవంబరు, ప్రభాతవార్త 22ః**

వాల్మీకిపురం స్పెషల్ ఎన్స్‌పోర్సుమెంటు బ్యూరోస్టేషన్ నందు ఈ నెల 25న వాహనాల వేలం పాటలు జిల్లా ఈఎస్ మధుసూధన్, ఏఈఎస్ రాధాకష్ణ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు స్థానిక సీఐ శివసాగర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాటుసారా, అక్రమ మద్యం‌ కేసులలో సీజ్ చేసిన వాహనాలను వేలం వేస్తామనీ, ఆసక్తి కలవారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

## సచివాలయంలో పోస్టర్లు ఆవిష్కరణ

**మదనపల్లెక్రైం, నవంబర్ 22 ప్రభాతవార్త:**



మదనపల్లెలోని ఇందిరానగర్ సచివాలయంలో ఆర్‌ఆర్‌ఎస్ ప్రోగ్రామ్ మేనేజర్ పురుషోత్తం ఆధ్వర్యంలో టిబి, హెచ్‌ఐవి వంటి వ్యాదులపై అవగాహన కల్పించి, పోస్టర్లు విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తం దానం చేయడం మరోకరికి ప్రాణదానం చేసినట్లు అని తెలిపారు. సచివాలయ సిబ్బందిచే కార్యక్రమాలు మరింత ప్రజల వద్దకు చేరేందుకు కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. హెచ్‌ఐవి బారిన పడిన వారికి మరిన్ని సేవలు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కిరణ్, ఇలియాజ్, సచివాలయ సిబ్బంది సునీల్, అడ్మిన్ అన్నపూర్ణ, ఎడికేషన్ సెక్రటరీ రెడ్డమ్మ పాల్గొన్నారు.

## జగనన్న క్రీడాపోటీలకు ఎంపిక

**మదనపల్లెక్రైం, నవంబర్ 22 ప్రభాతవార్త:**

జగనన్న క్రీడాపోటీలకు నియోజకవర్గ స్థాయి కబడి, వాలీబాల్, క్రికెట్‌జట్లును ఎంపిక చేసినట్లు ప్రధానోపాధ్యాయులు రెడ్డెన్నశెట్టి తెలిపారు. మంగళవాం స్తానిక జిల్లాపరిషత్, ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో జరిగిన కబడ్డి, వాలీబాల్, క్రికెట్ క్రీడల్లో నియోజకవర్గానికి ఎంపిక అయ్యాయని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్య క్రమంలో జిల్లా క్రీడా కోఆర్డినేటర్ రామ, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తాం..!

### ప్రభాతవార్తకు స్పందన..

**పీలేరు, నవంబరు 22ప్రభాతవార్తః**

సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటిస్తామని వ్యవసాయాధికారి తెలిపారు. సోమవారం "రైతన్నకు నాశిరకం పెసల్లే దిక్కు"అనే శీర్షికన ప్రచురితం కావడంతో పీలేరు మండలంలో ఖరీఫ్ 2022 సీజన్‌లో 12 పొలంబడి కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమాలు 12 ఆర్‌బీకే కేంద్రాలలో రైతులకు సమావేశాలు, పొలంబడి కార్యక్రమాలు చేసి రైతులకు వేరుసెనగ పంట యొక్క వివిధ సమగ్ర యాజమాన్యపద్ధతులు, చీడపీడలు గురించి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఆర్‌బీకే ఇన్‌చార్జిలు షెడ్యూల్‌తో రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మండలంలో జరిగిన వివిధ ప్రయోగా లలో కూడా సాధారణ దిగుబడికి దగ్గరగా ఎకరాకు 10-13 బ్యాగులకు వేరుసెనగ దిగుబడి నమోదు అయ్యిందన్నారు. ప్రస్తుతం రబీ సీజన్‌లో కూడా ఆర్‌బీకే ఇన్‌చార్జిలు రైతులకు పంటల యాజమాన్య పద్ధతులు గురించి అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**కేవి.పల్లె, నవంబరు 22ప్రభాతవార్తః**



వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆంధ్రప్రదేశ్ గురుకులపాఠశాల ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్ పుష్పలత అన్నారు. మండలంలోని గ్యారంపల్లె గురుకుల పాఠశాలను ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా రికార్డులు పరిశీలించి ఉపాధ్యాయులకు సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని సూచించారు. ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీచేశారు. పిల్లలకు పోషకవిలువలు ఉన్న ఆహారాన్ని అందించానలి తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శారద పాల్గొన్నారు.

## అభివృద్ధికి సహకరించాలి

**కేవి.పల్లె, నవంబరు 22ప్రభాతవార్తః**



మండల అభివద్ది కి సహకరించాలని మండల వైకాపా యువజన కన్వీనర్ గజ్జల శీనురెడ్డి మంగళవరాం మదనపల్లెలో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డిని, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా పలు అభివద్ది కార్యక్రమాలను ఆయన దష్టికి తీసుకెళ్లారు. మండలంలో జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణాలు చురుగ్గా సాగుతున్నాయని అన్నారు. గర్నిమిట్ట లేఅవుట్‌లో అధిక సంఖ్యలో పునాదులు పూర్తి అయ్యాయని తెలిపారు.

## ఆదిత్య ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్లేస్‌మెంటు

**మదనపల్లె, నవంబర్ 22 ప్రభాతవార్త:**



మదనపల్లె రూరల్ మండలం పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజ నీరింగ్ కళాశాల విద్యార్థులకు ప్లేస్‌మెంటు నిర్వహించారు. మంగళవారం స్థానిక కళాశాలలో బిటెక్ నాల్గవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు కోడ్‌నెక్స్ట్ టెక్నాలజి ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ వారు ప్లేస్‌మెంటులునిర్వహించారు. కంపెనీ మేనేజర్, కోఫౌండర్, సిబిఓ మిస్టర్ ఎంప్రభాకర్, గణేష్ మాట్లాడుతూ విద్యార్థులకు పనివిధానం గురించి తెలి పారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్‌బాబు మాట్లాడుతూ కంపెనీ విధి విధానాలపై విద్యార్థులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ ప్లేస్‌మెంటులో రాతపరీక్ష, ఇంటర్వ్యూలు నిర్వహించారు. కళాశాలకు చెందిన 10మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను డైరెక్టర్, ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల టిపిఓ మనోజ్‌కుమార్, కోఆర్డినేటర్ లోకేష్, మునికుమార్, హెచ్‌ఓడిలు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డి కుటుంబం మాటతీరు మార్చుకోవాలి

**మదనపల్లె, నవంబర్ 22 ప్రభాతవార్త:**



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడుపై ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డిలు మాటతీరు మార్చుకోవాలని రాజంపేట పార్లమెంటు టిడిపి నేత గంట నరహరి తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబుకు 40ఏళ్ల రాజకీయ అనుభవం ఉందన్నారు. మదనపల్లె పర్యటనలో చంద్రబాబునాయుడు ప్రజల రెచ్చగొట్టే ప్రభుత్వంపై ఉసుగొలుపుతూన్నరని మిథున్ అనడం ఆయనకే చెల్లిందన్నారు. మూడున్నరేళ్ళ వైసిపి ప్రభుత్వం తీరు ప్రజా వ్యతిరేక పాలన నచ్చకనే ప్రజలు ప్రభుత్వంపై తిరగబడుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలే బుద్ది చెబుతారని ఆయన తెలిపారు.

## ఎంపి మిథున్‌రెడ్డిని కలిసిన కువైట్ మాధవరెడ్డి

**మదనపల్లె, నవంబర్ 22 ప్రభాతవార్త:**



రాజంపేట ఎంపి, లోకసభ ప్యానల్ స్పీకర్, లోకసభ వైసిపి పక్షనేత, ఉభయ గోదావరి జిల్లాల వైఎస్‌ఆర్‌సిపి రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడి మిథున్‌రెడ్డిను మదనపల్లెకు చెందిన కువైట్ మాధవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం మదనపల్లె పర్యటనకు విచ్చేస్తున్న ఎంపిని మార్గమధ్యంలోని కాశీరావుపేట సమీపంలో మున్సిపల్ కౌన్సి రల్ గిరిజా సాయిశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మాధవరెడి ్డ కలసి పుష్పగుచ్చం అందజేశారు. మాధవరెడ్డికు పలమనేరు, పుంగనూరు, మదనపల్లె మూడు నియోజకవర్గాల్లో బలమైన అనుచర వర్గం, స్నేహితులు ఉన్నారు. ఈ దృష్టిలో ఉంచుకొని మిథున్ రెడ్డి ప్రాధాన్యత ఇచ్చేలా మాధవరెడ్డిను గౌరవించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిని సందర్శించిన జడ్పిటిసి

**రామసముద్రం, నవంబర్ 22 ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను మంగళవాం జడ్పిటిసి సిహెచ్.రామచంద్రారెడ్డి తనిఖీ చేశారు. ప్రభుత్వ వైద్యశాలలో జరిగే అభివృద్ధి పనులను పరిశీలించారు. రోగుల సేవలు గురించి అడిగి తెలుసుకొన్నారు. ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం వైద్యశాలలను అభివృద్ధి చేసి అనేక రోగాలను ఆరోగ్యశ్రీలో చేర్చినట్లు తెలిపారు. గర్భిణీ, బాలింతలకు ప్రత్యేక శ్రద్ధ చూపి పౌష్టికాహారం అందించాలని సూచించారు. వైద్యులు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. కార్య క్రమంలో జడ్పిటిసితో పాటు ప్రజాప్రతినిదులు సిహెచ్‌ఓ రమాదేవి, పిహెచ్‌ఎన్ ఎంకె. రాజేశ్వఇ, సూపర్‌వైజరు పుణ్యవతి, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఇద్దరు హెడ్‌కానిస్టేబుళ్లు సస్పెండ్

**తంబళ్లపల్లె, నవంబరు 22, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె పోలీస్‌స్టేషన్‌లో ఇరువురు హెడ్ కానిస్టేబుళ్లు సస్పెండ్ అయినట్లు జిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. తంబళ్లపల్లె పోలీసు స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుళ్లు రమణ, రవినాయక్‌లు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించడం, అక్రమ కార్యకలాపాలకు పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు వారిని సస్పెండ్ చేస్తున్నట్లు తంబళ్లపల్లె పోలీసుస్టేషన్‌కు ఉత్తర్వులు వచ్చాయి.

## బకాయిల కోసమే పోరాటం : యుటిఎఫ్

**కడప ఎడ్యుకేషన్, నవంబరు 22, ప్రభాతవార్త:**



ఉద్యోగ, ఉపాధ్యాయుల పోరాటం గొంతెమ్మ కోర్కెల కోసం కాదని, ప్రభుత్వం నుంచి తమకు కావాల్సి న బకాయిల కోసమని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కలెక్టరేట్ వద్ద యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉమ్మడి జిల్లాల ఆధ్వర్యంలో యూటీఎఫ్ కడప జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీరాజా మాట్లాడుతూ ఎన్నికలకు ముందు తమ సీఎంకు అవగాహన లేకపోవడం వల్లే సీపీఎస్ రద్దుపై హామీ ఇచ్చాడని, ఇప్పుడు ఆ హామీని అమలు చేయలేమని ప్రభుత్వ పెద్దలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. కడప జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ్‌కుమార్, పాలెం మహేష్‌బాబులు మాట్లాడుతూ తాను అధికారంలోకి వస్తే ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలను ఇస్తామన్న సీఎం అందుకు భిన్నంగా జీతాలలో కోత విధించే పీఆర్సీని అమలు చేసి చరిత్రలో నిలిచిపోయారన్నారు. తమ అవసరాల కోసం దాచుకున్న సొమ్మును ప్రభుత్వం ఇతర అవసరాలకు వాడుకోడం వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.ఓ బుల్‌రెడ్డి, సహాధ్యక్షురాలు రూతు ఆరోగ్య మేరి, జిల్లా కార్యదర్శులు దావుద్దీన్, చెంగల్ రాజు, మస్తానయ్య, చంద్రవేఖర్, జోజయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు సుజాత, సీపీఎస్ జిల్లా కన్వీనర్స్ రమణమూర్తి, సుదర్శన్, పట్టణ కార్యదర్శి కరీముల్లా, నాయకులు ఎస్.శశిధర్ కుమార్, కె.చెన్నయ పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమిష్టి కృషితో ఆర్టీసీకి ఆదాయం

### - ఆర్టీసీ డైరెక్టర్ ఎ.రాజారెడ్డి

**కడప వైద్య విభాగం, నవంబరు 22, ప్రభాతవార్త:**



ఉద్యోగులందూ సమిష్టి కృషితో ఆర్టీసీ ఆదాయం పెరుగుట తమ వంతు కృషి చేయాలని ఆర్టీసీ ఆదాయం పెరుగుటకు తమ వంతు కృషి చేయాలని ఆర్టీసీ డైరెక్టర్ ఎ.రాజారెడ్డి అన్నారు. సోమవారం ఎన్ఎంయూ అసోసియేషన్ ఆఫీసులో ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎంయూఏ అసోసియేషన్ ఆఫీస్ నందు ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్టీసీ ప్రభుత్వం నుంచి రూ.8370 కోట్లు రావడం జరిగిందన్నారు. ఆర్టీసీ కార్మికుల స్థాయి నుంచి నేడు ప్రజా రవాణా విభాగపు ప్రభుత్వ ఉద్యోగుల స్థాయికి కేడర్ పెంచిన సీఎంకు ప్రజా రవాణా విభాగపు ఉద్యోగులందరూ రుణపడి ఉండాలన్నారు. పరిష్కారం కాని ఉద్యోగుల న్యాయమైన సమస్యలను బోర్డు మీటింగ్‌లో చర్చించి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్య క్రమంలో ఎన్ఎంయూఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివారెడ్డి, కడప రీజనల్ కార్యదర్శి సుధాకర్, కడప డిపో కార్యదర్శి శ్రీనివాసులు, ప్రెసిడెంట్ జయరాం, కోశాధికారి టీఎం బాషా, అన్ని డిపోల అద్యక్ష, కార్యదర్వులు, గ్యారేజ్ కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ గౌస్‌బాషాకు సన్మానం

**కడప ఏడురోడ్లు, నవంబరు 22, ప్రభాతవార్త:**



33వ డివిజన్‌లో శ్రీప్రసన్న విఘ్నేశ్వర (ఎస్ఎల్ఎఫ్) జనరల్ బాడీ మీటింగ్ జరిగింది. ముఖ్య అతిథిగా కార్పొరేటర్ గౌస్‌బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 33వ డివిజన్ కార్పొరేటర్ షేక్ గౌస్‌బాసా (చాక్లెట్), మాజీ కౌన్సిలర్ ఉమా మహేశ్వరి, ఎస్ఎల్ఎఫ్ గ్రూప్ వారి కార్యక్రమాలు, ప్రణాళికలను మెచ్చుకున్నారు. కార్పొరేటర్ అందిస్తున్న సేవా, సహకారాలకు గుర్తింపుగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఎల్ఆర్‌పీ కల్పన, ఆర్‌పీ మణి, సంక్షేమ కార్యదర్శి రామచంద్ర, మరో ఆర్పీఎస్, డివిజన్ ప్రజలు, 290 మంది సభ్యులు పాల్గొన్నారు.

## అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

### - ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి

**కడప ఏడురోడ్లు, నవంబరు 22, ప్రభాతవార్త:**




కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జా కాకుండా అడ్డుకుంటే అది దుర్మార్గమని భావించిన పోలీసులు రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం విడ్డూరంగా ఉందని రవిశంకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేల కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తుల నుంచి కాపాడడం కోసం ప్రజలకు తెలియజేయడం కోసం మూలవంక వద్ద ఉన్న పాత వంతెన వద్ద భవాని టౌన్ షిప్ అక్రమాలపై సభ నిర్వహిస్తే పోలీసులు దారి కాచి అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. భావన టౌన్ షిప్ అక్రమాలపై జరుగుతున్న బహిరంగ సభకు వచ్చిన ప్రజలను కూడా సభ జరగలేదని పంపించి వేయడం చూస్తే పోలీసులు వైసీపీ కార్యకర్తల్లా పని చేస్తున్నారని ఆయన వాపోయారు. సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న సి.కె.దిన్నె కార్యదర్శి ప్రసాద్‌ను అరెస్టు చేయడం దుర్మార్గమని ఇది మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ఇలాగే కొనసాగితే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో శేఖర్, మగ్బుల్, ప్రసాద్, రమేష్, రవి, లక్ష్మీదేవి, వెంకటేష్ పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు డీపీవీ భారతి విద్యార్థులు ఎంపిక

**కమలాపురం, నవంబరు 22, ప్రభాతవార్త:**



ఈనెల 21వ తేదీ ప్రొద్దుటూరు పూజా ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహిం చిన జిల్లా స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన డీపీవీ భారతి విద్యార్థులు అండర్-17 బాలికల విభాగం లో వర్షిత అండర్-14 బాలికల విభాగంలో వైశాలిలు ఎంపికయ్యారు. వీరు త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారని ప్రిన్సిపల్ కిశోర్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయుడు మధుని అభినందించారు.

## 24న మండల సమావేశం

**దువ్వూరు, నవంబరు 22, ప్రభాతవార్త:**

స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సభాభవనంలో ఈనెల 24వ తేదీ ఉదయం 11 గంటలకు దువ్వూరు మండల ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీపీ అధ్యక్షత వహిస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రాథమిక విద్య, ఆరోగ్యం, విద్యుత్తు, వ్యవసాయం, తాగునీరు, రెవెన్యూ, ఉపాధి హామీ హౌసింగ్ వివిధ అభివృద్ధి పనులపై చర్చిస్తారని ఎంపీడీవో పేర్కొన్నారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు తమ శాఖల అభివృద్ధి నివేదికలతో హాజరు కావాలన్నారు.

## రైతు సంక్షేమమే ధ్యేయం

**కురబలకోట, నవంబర్ 22**

**ప్రభాతవార్త :**



రైతు సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఎంపిపి దస్తగిరిసాబ్, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్ర శేఖర్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం కనసాని వారిపల్లెలోని ఆర్‌బికె సెంటర్‌లో సబ్సిడీపై విత్తన వేరుశెనగ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రబీసీజన్‌లో వ్యవసాయ బోర్లు కింద సాగుచేసే రైతులకు సబ్సిడీపై నాణ్యమైన విత్తనపు కాయలను సరఫరా చేస్తోందని వారు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌బికె ఛైర్మెన్ శివశంకర్‌రెడి, సర్పంచ్‌లు ఆర్‌కె. క్రిష్ణారెడ్డి, సోమిరెడ్డి, ఎంపిటిసిలు ఆనందరెడ్డి, ఉపసర్పంచ్ రజని, రాజశేఖర్, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆఊరికి మురికినీరే శరణ్యం

**కమలాపురం, నవంబర్ 22, ప్రభాతవార్త**



త్రాగునీటిలో చేపల వ్యర్థ పదార్థాలు మురుగునీరు కోడిఈకలు, దుర్గంధం వెదజల్లుతూ వచ్చిన నీరు తాము ఎలా తాగాలని ప్రశ్నిస్తున్నారు.తమ గోడుఎవరికి చెప్పుకోవాలంటూ ఆవేదన చెందుతున్న మహిళలు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఎలాంటి ప్రయోజనం లేదని ఆవేదన చెందుతున్నారు. కమలా పురం క్రాస్ రోడ్డు ట్యాంక్ వద్ద కలుషితమైన త్రాగునీటి పైపులైన్ బాగు చేయక పోవడం వల్లనే ఈసమస్య మాకు ఎదురైందంటున్న మహిళలు, పట్టించుకోని కమలాపురం నగర పంచాయతీ కమిషనర్ ప్రజా ప్రతినిధులు.. తమవద్దఇంటి పన్నులు, నీటిపన్ను, చెత్తపన్ను అన్నీ రకాలుగా వసూలుచేస్తున్నా మాగ్రామస్తులను గుర్తించలేదంటున్న మహిళలు, మా గ్రామానికి కనీసం మాఊరీ పేరు తెలిపే బోర్డు కూడా లేదని, అధికారులు ఊరి పేరుతో బోర్డుకుడా ఏర్పాటు చేయలేక పోతు న్నారన్నారు. ఇప్పటికైనా సంభదిత అధికారులు వెంటనే తమసమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

## ముఖ్యమంత్రి ప్రజలను క్షమాపణ కోరాలి

**కమలాపురం, నవంబర్ 22, ప్రభాతవార్త**



కడప జిల్లా టీడీపీ మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ భాషా మాట్లాడుతూ మొన్న హిందు వులు ఎంతో భక్తి శ్రద్దలతో స్వామి మాలధారణ చేసి మండలం రోజుల పాటు దీక్ష చేసే వారిని సైతం రానియ్యలేదు, ఇప్పుడు ముస్లిం మహిళలు తమ సాంప్రదాయాల ప్రకారం బురాలు వేసుకోవడం సహజమే, అయితే ఇపుడు ముస్లిం మహిళల బురా?లు కూడా తీసేసి రమ్మని చెప్పడమే కాక తీయించారు. ఇదేం ఖర్మ ఇదంతా పోలీసు భద్రతా లేక జగన్ గారి అభద్రతాభవమా రాష్ట్ర ప్రజలకు ఇదేం ఖర్మ అని ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాషా విమర్శిస్తూ ,తక్షణమే ముఖ్యమంత్రి ప్రజలకుక్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు

## ఉచిత న్యాయ సహాయంపై అవగాహన సదస్సు

**కడప లీగల్ నవంబరు 22, ప్రభాతవార్త:**



కడప నగరం ప్రభుత్వ పరిశీలనా గృహంలో ఉన్న లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను మంగళవారం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.కవిత సందర్శించారు. లీగల్ ఎయిడ్ క్లినిక్ విధి విధానాలను తెలిపారు. ఉచిత న్యాయ సహాయం గురించి వివరిం చడం జరిగింది. రిజిస్టర్స్‌ను పరిశీలించారు. అనంతరం ఆమె ప్రభుత్వ బాలుర వసతి గృహంను తనిఖీ చేశారు. పిల్లలకు అందుతున్న సదుపాయాను అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తలు వహించాలని పర్యవేక్షణాధికారికి తెలిపారు. పిల్లల విద్యా విషయంలో ఉపాధ్యాయులు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలన్నారు. ఏదైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవాధి కార సంస్థ కడప వారిని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర వసతి గృహం పర్యవేక్షణ అధికారి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## షూటింగ్ బాల్‌లో మోడల్ స్కూలు విద్యార్థుల ప్రతిభ

**తంబళ్లపల్లె, నవంబరు 22, ప్రభాతవార్త:**



ఈనెల 18, 19 తేదీల్లో విజయ వాడలో జరిగిన రాష్ట్ర సీనియర్ బాలికల విభాగం అంతర్ జిల్లా షూటింగ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీల్లో తంబళ్లపల్లె మోడల్ స్కూలు బైపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ప్రవీణ, పదో తరగతి చదు వుతున్న సమీరా జిల్లా జట్టు తరుపున రాష్ట్ర స్థాయి తృతీయ స్థానాన్ని దక్కిం చుకొని శభాష్ అనిపించుకున్నారు. బాలికల ప్రతిభపై ప్రిన్సిపల్ హేమంత్ కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ వారు చదువుతో పాటు క్రీడల్లో రాణించి మోడల్ స్కూల్ స్థాయిని మరో మెట్టెక్కించారని వారిని ఆదర్శంగా తీసుకోవాలని విద్యా ర్థులకు సూచించారు. కార్యక్రమంలో లతా ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కుష్టువ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ

**తంబళ్లపల్లె, నవంబరు 22, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లె పీహెచ్‌సీ డా.నిరంజన్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు కోసువారిపల్లె పురవీధుల్లో కుష్టువ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య విస్తరణ అధికారి వెంకటరమణ మాట్లాడుతూ కుష్టు వ్యాధి నివారణకు మందులు పుష్కలంగా ఉన్నాయని వ్యాధి లక్షణాలున్న వారు చికిత్సలతో త్వరగా బయట పడవచ్చు అన్నారు. వ్యాధి లక్షణాలపై వైద్య సిబ్బంది ఇంటింటా సర్వే జరుపు తున్నారని వారికి సహకరించి లక్షనాలు ఉంటే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత మందులు పొంది సంపూర్ణ ఆరోగ్యం పొందాలని సూచించారు. ఏఎన్ఎం ప్రమీల, ఆశాకార్యకర్త ఆలిమ వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామికి అభిషేకం

**పెండ్లిమర్రి, నవంబరు 22, ప్రభాతవార్త:**



మండలంలోని నందిమండలం గ్రామంలో పంగా చంద్రశేఖర్ తమ కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం అయ్యప్పస్వామి విగ్రహానికి అభిషేకం నిర్వహించారు. వేద పండితులు మంగళ వాయిద్యాలతో వైభవంగా అభిషేకం నిర్వ హించారు. భక్తి కీర్తనలతో స్వామిని పూజించి తరించారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామిని భక్తిశ్రద్ధలతో పూజించారు. పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు .

## పర్యాటకులను కనువిందు చేస్తున్న పొగ మంచు

**బి. కొత్తకోట నవంబర్ 22, ప్రభాతవార్త**



శీతాకాలం రావటంతో హార్సిలీ హిల్స్‌లో పొగ మంచు పర్యాటకులకు కను విందు చేస్తోంది. చిరుజల్లులు కురుస్తుండడంతో కొండకు వచ్చిన పర్యాటకులు ఎగిరి గంతులు వేస్తూ ఆనందంగా గడుపుతున్నారు. దక్షిణ ఊటీగా పేరొందిన హార్సిలీహిల్స్‌లో వేసవి కాలంలోనే చల్లని వాతావరణం ఉంటుంది. ఇక శీతాకాలం గడ్డ కట్టే చలి వుంటాది. రోజు ఉదయం 9 గంటల వరకు హిల్స్ లోని కొండలు దారులు మంచుతో నిండిపోతున్నాయి. జల్లుతో కూడుకున్న వర్షం కురుస్తుం డడంతో చలి వాతావరణం ఉన్న.. పొగ మంచు చూడటానికి అందంగా ఉండ డంతో పర్యాటకులు ఉదయం మంచులో వాకింగ్ చేస్తూ ఆనందిస్తు వున్నారు. ఈ మంచు నవంబర్,డిసెంబర్,జనవరి నెలల్లో ఎక్కువగా ఉంటుంది. హిల్స్ కొండలు గాలిబండ,పై వున్న పొగ మంచును చూసి మేఘాలు భూమిని తాకాయ అని మురిసిపోతున్నారు . పర్యాటకులు హిల్స్ కొండ అందాలను తమ సెల్ ఫోన్ లలో క్లిక్ మనిపిస్తున్నారు. ఈ అందాలను చూడడానికి జిల్లాలోని పర్యాటకులే కాకుండా కడప, నెల్లూరు, అనంతపురం, కర్నూలు, జిల్లా పర్యాటకులతో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన పర్యాటకులు హిల్స్ విచ్చేస్తున్నారు.

## రైతులు భౌతిక ఆధారిత పత్రం పొందాలి

**– వ్యవసాయ సంచాలకులు నాగరాజ**

**బద్వేలు రూరల్, నవంబరు 22 ప్రభాతవార్త :**



పంట నమోదు చేసుకున్న రైతులు భౌతిక ఆధారిత పత్రాలను పొందితేనే ప్రతి ప్రభుత్వ పథకానికి అర్హులని సహాయ వ్యవసాయ సంచాలకులు మర్రిపాటి నాగరాజ అన్నారు. మంగళవారం స్థానిక సహాయ వ్యవసాయ సంచాలకులు వారి కార్యాలయంలో రైతు భరోసా కేంద్రం పరిధిలోని కొంత మంది రైతులకు భౌతిక ఆధారిత పత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు భౌతిక ఆధారిత పత్రాలను పొంది ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సౌకర్యాలను, ప్రభుత్వ పథకాలను వ్యవసాయానికి తగిన పెట్టుబడి లేని వ్యవసాయాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయాన్ని అవలంభించాలని, వ్యవసాయంలో కొన్ని రాజీలేని సూత్రాలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఆర్బీకే ఇన్‌ఛార్జ్ బిందు, రాణి, రైతులు పాల్గొన్నారు.

## నాగభూషణం కళాశాలలో ఆర్మీ, నేవీ ఎంపికలు

**బద్వేలు అర్బన్, నవంబరు 22 ప్రభాతవార్త :**



స్థానిక రాచపూడి నాగ భూషణం డిగ్రీ మరియు పీజీ కళాశాల డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు 2022-23 విద్యా సంవత్స రానికి గానీ ఆర్మీ బాలురు మరియు నేవీ విభాగంలో ఎన్‌సిసి ఎన్‌రోల్‌మెంట్ నిర్వ హించడం జరిగింది. నెల్లూ రు ఎన్‌సిసి 10(ఎ) బెటాలియన్ నుండి విచ్చేసిన నేవీ పిఐ స్టాఫ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఎత్తు, బరువు కొలతల ప్రామాణికంగా వ్రాత పరీ క్ష ద్వారా బాలురు, బాలికలను ఎంపిక చేశారు. అదే విధంగా కడప 30(ఎ) బెటాలియన్ నుండి విచ్చేసిన ఆర్మీ పీఐ స్టాఫ్ ఆధ్వర్యంలో ఎత్తు, బరువు కొలతలు ప్రామాణి కంగా రన్నింగ్, వైద్య పరీక్షల ద్వారా బాలురను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలన అధికారి మరియు మున్సిపల్ వైస్ ఛైర్మన్ రాచపూడి వెంకట సాయికృష్ణ, ప్రిన్సిపాల్ సత్యానారాయణ, నేవీ పిఐ స్టాఫ్ జి.డి.అ ల్తీఫ్, దీపక్, ఆర్మీ 30(ఎ) అధికారులు, కళాశాల ఎన్‌సిసి ఏఎన్‌ఓస్, లెఫ్టినెంట్ బాల ఓబులేసు, సబ్ లెఫ్టినెంట్లు సుధాకర్ రెడ్డి, వీరేంద్ర మరియు విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి నిరంతరం కృషి : ఎంపీపీ

**జమ్మలమడుగు, నవంబరు 22, ప్రభాతవార్త:**



మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని మండల అధ్యక్షురాలు చేరెడ్డి సావిత్రి, చెన్నకేశవరెడ్డిలు తెలిపారు. మంగళవారం ఉదయం మండల పరిధిలోని జి.ఉప్పలపాడు గ్రామంలో వెలసిన అభయాంజనేయస్వామి ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎంపీపీ దంపతులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలు ద్వారా అభివృద్ధి చేస్తున్నారని కానీ ప్రతిపక్షం నేత మాజీ సీఎం చంద్రబాబు అభివృద్ధి అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కడప ఎంపి అవినాష్‌రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సహకారంతో మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామన్నారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని అలాగే మళ్లీ సీఎంగా జగన్ కావాలని భగవంతుడిని కోరుకున్నట్లు చెప్పారు.

## నాగులగట్టు పల్లెలో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమం

**చక్రాయపేట, నవంబర్ 22ప్రభాతవార్త:**



మండలంలో నాగులగట్టుపల్లెలో మంగళవారం ఎంపి వైఎస్. అవినాష్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని నవరత్నాలలో భాగంగా సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చర్మవ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కొండాపురం, నవంబరు 21, ప్రభాతవార్త :**



చర్మవ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు వైద్యాధికారి షేక్ ఖాదర్‌వలి అన్నారు. కొండాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటింటికి వెళ్లి ప్రతి వ్యక్తి శరీరంపైన మచ్చలు పరిశీలించే కార్యక్రమాన్ని పరిశీలించేందుకు డాక్టర్ సుజాత ఆధ్వర్యంలో ఆయన చౌటుపల్లెలో ఇంటింటి సర్వే చేశారు. అనంతరం టి.బి., పక్షవాతంతో బాధపడుతున్న టైలర్ సుధాకర్‌ను పరామర్శించి సలహాలు, సూచనలు ఇచ్చారు.కార్యక్రమంలో డీపీఎంవో శ్రీనివాసులు, ఎంపీహెచ్ఈవోలు ధనలక్ష్మి, బాలనరసింహులు, పర్యవేక్షకులు రాము, పీహెచ్ఎన్ కళాశతి పాల్గొన్నారు.

## రాజంపేట మున్సిపాలిటిలో ట్రాఫిక్ సిగ్నల్స్ ప్రారంభం

**రాజంపేట అర్బన్, నవంబరు 22 ప్రభాతవార్త**



రాజంపేట పట్టణంలో పాతబస్టాండులో ట్రాఫిక్ సిగ్నల్స్ వ్యవస్థను ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డిలు మంగళవారం ప్రారంభించారు. అలాగే బలిజపల్లె రోడ్డు సచివాలయాన్ని ఆర్‌డిఓ కార్యాలయ ప్రాంగణంలో వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.జనార్ధన్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ మర్రి రవి, కౌన్సిలర్‌లు నవీన్, అశోక్, సూరి, విష్ణువర్ధన్‌నాయక్, వైకాపా నేతలు దండు గోపి, వడ్డె రమణ, దాసరి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## హింసలేని సమాజంతోనే మహిళాసాధికారత

**–మహిళా శిశు సంక్షేమ శాఖ సీనియర్ కౌన్సిల్ పర్వీన్**

**రాయచోటి.నవంబర్ 22 ప్రభాతవార్త**




హింసలేని సమా జం ఉన్నప్పుడే మహిళా సాధికారత సాధ్యమని కడప అన్నమయ్య జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సీనియర్ కౌన్సిల్ పర్వీన్ అన్నారు. సి.ఎం.ఎస్ (సెంట్రల్‌ఫర్ వరల్డ్ సాలిడారిటి) ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి ఎన్జీవోహోంలో మహిళా సాధికారతపై మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సదస్సు జరిగింది. సిఎంఎస్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ సమావేశానికి అధ్యక్షత వహించారు. సదస్సును ఉద్దేశించి పర్వీన్ మాట్లాడుతూ కేవలం చట్టాలతోనే మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టలేమని చిన్న వయసు నుంచే తల్లిదండ్రులు పిల్లలను ఆడా మగ అనే తేడా లేకుండా పెంచాల్సిన అవసరం ఉందని అప్పుడే మహిళలపై జరిగే హింసను అరికట్టగలమని అన్నారు. గృహహింస రక్షణచట్టంపై ఆమె ప్రత్యేకంగా వివరించారు. సిఎంఎస్ స్టేట్ కో ఆర్డినేటర్ వైశాలి మాటా ్లడుతూ అన్ని రంగాలలో మహిళలు ముందుకు పోతున్నప్పటికి వారిపై జరుగుతున్న శారీరక మానసికహింస వారిని వెనక్కి నెడుతోందని దీనిని పురుష ప్రపంచం ఆలోచించి మహి ళలను మనుషులుగా చూడాలని వారి హక్కులను అనుభవించుకున్నట్లు చేయాల న్నారు. అన్నమయ్య జిల్లా న్యాయవాధుల సంక్షేమ సమితి అద్యక్షులు రాజ్‌కుమా ర్‌రాజు అఖిలభారత న్యాయవాదుల సమైఖ్య జిల్లా అద్యక్షులు ఈశ్వర్ మాట్లాడుతూ సమాజంలో సగభాగం ఉన్న స్త్రీలు పురుషులతో పాటు సమాన హక్కులు అనుభవించలేకపోతున్నారన్నారు. మహిళలకు రక్షణ కల్పిస్తున్న ఐపిసి సెక్షన్‌లు 354, 366ఏ, 376, 494, 498ఎ, 509 గురించి వివరించడమే గాక న్యాయవ్యవస్థలో మహిళలకు ఉన్న ఉచిత న్యాయ సహాయం గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో డ్రాప్స్ స్వచ్ఛంద సంస్థ జిల్లా అద్యక్షులు సుగుణ, ఎన్జీవో కన్సల్టెంట్ షరీఫ్, డ్రాప్స్ ఫీల్డ్ ఆఫీసర్ ఉమాదేవి, వివిధ గ్రామాల నుంచి వచ్చిన సచివాలయ ఉద్యోగులు, అంగన్‌వాడీ టీచర్‌లు, పాల్గొని ప్రసంగించారు. అనంతరం మహిళలపై జరుగుతున్న హింసను వ్యవతిరేఖించాలంటూ సదస్లుఒ పాల్గొన్న వ్యక్తులు పోస్టర్లును విడుదల చేశారు.

## సంబేపల్లె హై స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్ విజయవంతం

**రాయచోటి.నవంబర్ 22 ప్రభాతవార్త**




సంబేపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో మంగళవారం ఉదయం నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ విజ యవంతమైందని జిల్లా సైన్స్ అధికారి మార్లఒ బుల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో 5 అంశాలలో 51 ప్రాజెక్టలను విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించడం జరిగిందన్నారు. వాటిని న్యాయ నిర్ణయ ం పరిశీలించి ఒక్కొక్క విభాగము నుండి ఒక ప్రాజెక్ట్‌ను ఎంపిక చేయడం జరిగింద న్నారు. అలా మొత్తం ఐదు ప్రాజెక్ట్‌లను డిసెంబర్ 12న మండల స్థాయిలో జరిగే పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. పాఠశాలలో ప్రాజెక్టల ప్రదర్శన వలన విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందుతుందన్నారు. సైన్స్ సబ్జెక్ట్ పట్ల భయం పోయి ఆసక్తి పెరుగుతుందన్నారు. అనంతరం ఉత్తమ ప్రాజెక్టలు రూపొం దించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దిలీప్‌కుమార్, సైన్స్ ఉపాధ్యాయులు ఉమాదేవి, రామయ్య, నబిరసూల్, శశికళ తదితరులు పాల్గొన్నారు.

## నీలి కవాతును విజయవంతం చేయండి

**ఎస్ఎస్‌డి జిల్లా అధ్యక్షులు**

**నందలూరు, నవంబరు 22 ప్రభాతవార్త**



భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఈనెల 26వ తేదిన విజయనగరం జిల్లా చీపురప ల్లె నియోజకవర్గంలో ఏ ర్పాటు చేయనున్న రా జ్యాంగ పర్యవేక్షణ ఉత్త రాంధ్ర జిల్లాల సమతాసైనికదళ్ ఆధ్వర్యంలో జరిగే భారీ ర్యాలీ, బహిరంగ సభకు ఉమ్మడి కడప జిల్లాల నుంచి ప్రతి నియోజకవర్గం నుంచి భారీగా తరలి రావాలని ఉమ్మడి కడపజిల్లా సమతాసైనికదళ్ అధ్యక్షులు చౌడవరం సుబ్బనరస య్య పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడు తూ నీలి కవాతుకు ముఖ్యఅతిథులుగా రానున్న ఎస్‌సి కమిషన్ ఛైర్మన్, సమతా సైనికదళ్ నేషనల్ కౌన్సిల్‌మెంబర్ మారమూడి విక్టర్‌ప్రసాద్, సమతాసైనికదళ్ జాతీయ ప్రధాన కారదర్శి కాంప్లే, సమతాసైనికదళ్ సౌత్‌ఇండియా ఉపాధ్యక్షులు రేంజర్ రాజేష్, రాష్ట్ర అధ్యక్షులు పాలేటి ఉమామహేశ్వర్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్రబాబులు రానున్నారు. కార ్యక్రమంలో పెద్దఎత్తున సమతా సైనికదళ్ కార్యకర్తలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార ్యక్రమంలో నందలూరు మండల సమతాసైనికదళ్ అధ్యక్షులు చల్లా సురేంద్ర, ఉపాధ్యక్షుడు జంపయ్య, సభ్యులు కిరణ్, ప్రవీణ్, శివయ్య, శివ, మోషే, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

**ప్రభాతవార్తకు స్పందన**

## ఖానా చెరువు కబ్జాదారులపై చర్యలు

**చిన్నమండెం.నవంబర్ 22 ప్రభాతవార్త**



కబ్జాకోరల్లో ఖానా చెరువు అను వార్తను ఈ నెల 18వ తేదీన ప్రభాతవార్తలో ప్రచురించడం జరిగింది. దానిపై మంగళవారం ఇరిగేషన్ ఏఈ మహబూబ్‌బాషా చెరువులో అక్రమ కట్టడాలు పరిశీలించి ఆక్రమణదారులతో మాట్లాడారు. నిర్మాణాలు ఆపకపోతే కేసులు పెట్టవలసి వస్తుందని తెలిపారు. నిర్మాణాలను పూర్తిగా తొలగించాల ని హెచ్చరించారు. చెరువు మునక ప్రాంతాల్లో ఎలాంటి కబ్జాలకు పాల్పడిన చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు. ఈ సందర్భంగా ప్రభాతవార్తతో మాట్లాడు తూ డిస్ట్రిక్ట్ వాటర్ రిసోర్స్ ఆఫీసర్ జిసిహెచ్ కృష్ణమూర్తి ఆదేశాల మేరకు చెరువును పరిశీలించడం జరిగిందన్నారు. పూర్తి నివేదికను జిల్లా అధికారులకు అందజేస్తామన్నారు. చెరువులో ఎలాంటి పట్టాలు ఇచ్చినా చెల్లవన్నారు. జిల్లా అధికారులు ఆదేశాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయన్నారు.

## బాస్కెట్‌బాల్ పోటీల్లో రాష్ట్రస్థాయికి శ్రీచైతన్య విద్యార్థులు

**వేంపల్లె, నవంబరు 21, ప్రభాతవార్త :**



ప్రొద్దుటూరులోని పూ జా ఇంటర్నేషనల్ స్కూల్ లో బాస్కెట్‌బాల్ జిల్లా లెవెల్‌లో జరిగిన పోటీలలో వేంపల్లె శ్రీచైతన్య ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపారు. అండర్14, 17 విభాగా లలో యశ్వంత్, కార్తీక్‌సా యి, ప్రవీణ్, గౌతమ్, పుల్లారెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, సురేష్‌కుమార్, చరణ్‌సాయి లు ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

## జెవివి నాయకుల ఆధ్వర్యంలో బహుమతుల ప్రధానం

**నందలూరు, నవంబరు 22 ప్రభాతవార్త**



న వ సా జ ం లో శాస్త్రీయ దృక్పథం నెలకొల్పడమే జన విజ్ఞానవేదిక లక్ష్యమని జిల్లా అధ్యక్షుడు ఎ్ బా షా , నందలూరు మండల నాయకులు శామ్యూల్, కృపానందం, రమేష్, ఇమాంబాషాలు తెలిపారు. మంగళవారం స్థానిక నందలూరు హైస్కూల్ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విభాగాల్లో మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ బావజాలాన్ని పెంపొందించుకోవాలని, వాస్తకవిత, మూడాచారాలు మధ్య తేడాలను వివరించారు. టాలెంట్ టెస్ట్‌లో ప్రైవేటు స్కూలు విభాగంలో ఆల్విన్‌మౌంట్‌కార్మెల్ స్కూలు విద్యార్థులు మొదటి స్థానం గెలుచుకొన్నారు. రెండో స్థానం ఆడపూరు సాయి విద్యానికేతన్ విద్యార్థులు నిలిచారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల విభాగంలో మహాత్మాజ్యోతిరావుపూలే బిసి బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినులు మొదటి స్థానంలో నిలవగా, లేబాక హైస్కూల్ విద్యార్థులు రెండో స్థానం సాధించారు. గెలుపొందినవారికి సర్టిఫికెట్లు, పతకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కృష్ణకిషోర్, చాంద్‌బాషా, గంగరాజు, బాబు, పద్మ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు జూదరులు అరెస్ట్

**దువ్వూరు, నవంబరు 22, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దువ్వూరులో మంగళవారం జూదమాడుతున్న ముగ్గురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.3600 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాఘవేంద్రరెడ్డి తెలిపారు. ముందుగా రాబడిన సమాచారం మేరకు దాడులు నిర్వహించామని ఈ దాడుల్లో ముగ్గురిని అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరిని మైదుకూరు కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడుగా ఇరగంరెడ్డి తిరుపాలరెడ్డి నియామకం

**దువ్వూరు, నవంబర్ 22 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడుగా డీసీసీ బ్యాంక్ మాజీ ఛైర్మన్ ఇరగంరెడ్డి తిరుపాలురెడ్డిని ప్రభుత్వం నియమించింది. ఆమేరకు ఆశాఖ ఉత్తర్వులను జారీచేసింది. కడప జిల్లాకు చెందిన అంబటి క్రిష్ణారెడ్డి ఈ పదవిలోకొనసాగారు. ఆయన పదవీ కాలంలో పూర్తి కావడంతో దువ్వూరు మండలంకుచెందిన ఇరగంరెడ్డి తిరుపాలురెడ్డిని ముఖ్యమంత్రివైఎస్ జగన్ మోహన్ రెడ్డి సూచనమేరకు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడు గా నియామకం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుడుగా ప్రభుత్వం నియమించడంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి తిరుపాలురెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పేదల వద్దకే వైద్యసేవలు

**నందలూరు, నవంబరు 22 ప్రభాతవార్త**



మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేసే వైద్యబృందం పేదవారికి ఇంటివద్దకే వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఫ్యామిలి ఫిజిషియన్‌లో భాగంగా మంగళవారం నందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పొత్తపి సచివాలయంలోని నూకినేనిపల్లె గ్రామంలో మండల వైద్యాధికారిని డాక్టర్ సృజన ఆధ్వర్యంలో 54 మంది వృద్ధులకు, 35 మంది బిపి, 42 మంది షుగర్ పేషంట్లకు, 6మంది గర్భిణులకు, ముగ్గురు పాలిచ్చే తల్లులకు క్షయ, ఇతర జబ్బులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగిందని ఆమె అన్నారు. ఈ కార ్యక్రమంలో 104 వైద్యులు సతీష్, ఎఎన్ఎం శైలజా, హెల్త్ అసిస్టెంట్ సుబ్బయ్య, ఆశాలు, 104 సిబ్బంది పాల్గొన్నారు.

## కొట్టాలపల్లె హైస్కూలు విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

**జమ్మలమడుగు, నవంబరు 22, ప్రభాతవార్త:**



విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలపై మెరుగైన శిక్షణ అందిస్తే వారిలో ఉన్న ప్రతిభ బయట పడుతుందని అప్పుడు విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణిస్తారని కొట్టాలపల్లె జడ్పీ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు చింతకాలయ చౌడయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 21న ప్రొద్దుటూరులోని జార్జిక్లబ్‌లో జరిగిన జిల్లా స్థాయి టేబుల్ టెన్నీస్ పోటీలలో కొట్టాలపల్లె జడ్పీ హైస్కూలు విద్యార్థులు సాగర్, ఈశ్వర్, సాల్మన్, రాజు, జుబేదా, ఎనిర్మల, లక్ష్మీలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని అభినందించామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ ఎత్తపు దస్తగిరిరెడ్డి, ఉపాధ్యాయులు పఠాన్ సర్దార్ ఖాన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నమాచార్య విద్యా సంస్థలకు ఎన్‌సిసి యూనిట్ మంజూరు

**54 మంది ఎంపిక మంది ఎంపిక**

**రాజంపేట అర్బన్, నవంబరు 22 ప్రభాతవార్త**



రాజంపేట అన్నమాచార్య విద్యా సంస్థలకు ఎన్‌సిసి యూనిట్ మంజూరైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుంచే ఎన్‌సిసి పని చేస్తుందన్నారు. 54 మంది విద్యార్థులను మంగళవారం ఆంధ్రా బాలికల బెటాలియన్ అధికారులు మిల్కన్‌సింగ్ తోమార్, అజిత్‌కుమార్‌లు దేహదారుఢ్య, ఇతర పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో 120 మంది పాల్గొనగా 54 మందిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి.నాగమణి, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ ఆర్.శాంతకుమారి పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో దస్తగిరి స్వామి గార్మీ పండగ

**జమ్మలమడుగు, నవంబరు 22, ప్రభాతవార్త:**



ముస్లిం ప్రజల పవిత్రమైన దస్తగిరి స్వామి నెలలో ప్రతి ముస్లిం ఎంతో భక్తి శ్రద్ధలతో దస్తగిరి స్వామి వారి జెండా పండగ నిర్వహిస్తారు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం పట్టణంలోని మిఠాయిగిరి వీధిలోని దస్తగిరి స్వామి దర్గాలో దర్గా కమిటీ నిర్వాహకులు చిన్న పెద్దా తేడా లేకుండా సోదరీ సోదరులు యువకులు అందరూ కలిసి ఘనంగా దస్తగిరి స్వామి గార్మీ పండగ నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లింలు స్వామికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పీఠాధిపతి సాదిక్ పాషాఖాద్రీ మాట్లాడుతూ దస్తగిరి స్వామిని భక్తిశ్రద్ధలతో ప్రార్థించి ప్రతి ఏటా స్వామికి గార్మీ పండగ భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తే వారి ఇంట్లో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు రావ న్నారు. కార్యక్రమంలో గురువులు గౌస్‌బాషా ఖాద్రి, దస్తగిరి స్వామి దర్గా కమిటీ సభ్యులు, యువకులు, ముస్లిం సోదర సోదరీమనులు, చిన్నారులు పాల్గొన్నారు.

## పంట నమోదు రసీదు పత్రాలు అందజేత

**జమ్మలమడుగు, నవంబరు 22, ప్రభాతవార్త:**




ముద్దనూరు మండలం ఉప్పలూరు గ్రామంలో ఖరీఫ్ 2021లో సాగు చేసి పంట నమోదు చేయించుకున్న రైతులకు పంట నమోదు రసీదు పత్రాలను గ్రామ వైసీపీ నాయకుడు కర్నాటి విశ్వనాథ్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి వెంకటకృష్ణారెడ్డి మాట్లా డుతూ ప్రతి రైతు పంట నమోదు అవసరం పంట నమోదు రసీదు పత్రాలు ఆయా రైతు భరోసా కేంద్రం సిబ్బంది ద్వారా పొంది పత్రాన్ని జాగ్రత్తగా భద్ర పరచుకోవాలన్నారు. పంట నమోదు ఉంటేనే భవిష్యత్తులో పంట ఇన్సూ రెన్స్ పొందేందుకు, సున్నా వడ్డీ రుణాలు, ధాన్యం ఉత్పత్తులను ప్రభు త్వం మద్దతు ధర కంటే తక్కువగా ఉన్న నేరుగా ప్రభుత్వానికి అమ్ముకునేందుకు ఈ పత్రాలు ఎంతో అవసరమన్నారు. ఖరీఫ్ 2021కి సంబంధించిన అనుమానాస్ప ఖాతా ఉన్న రైతుల జాబితా కూడా రైతు భరోసా కేంద్రంలో ఉన్నాయని అటువంటి రైతుల జాబితా కూడా అన్ని వివరాలు ఆర్‌బీకే సిబ్బందికి తెలిపి సరి చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ రైతు సోదరులు మూలేసుబ్బారెడ్డి, పంగవేణు, సంజీవరెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, శివారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రైతు భరోసా కేంద్ర ఉద్యాన సహాయకులు రామ సుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ట్రాఫిక్ క్రమబద్దీకరణలో భాగంగా ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్

**– రిమ్స్ సీఐ కె.రామచంద్ర**

**కడప క్రైం, నవంబరు 22, ప్రభాతవార్త:**



జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ క్రమబద్దీకరణ చర్యలలో భాగంగా మంగళవారం రిమ్స్ పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.రామచంద్ర ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు. తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. డ్రైవర్లు సీటు పక్కన అదనపు సీట్లు పెట్టుకొని ప్రయాణికులను ఎక్కించుకోరాదన్నారు. మోటారు వాహనాల చట్టం నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సంగీత శాస్త్ర శిఖరం డా॥ మంగళంపల్లి బాల మురళీకృష్ణ

**– మొల్ల సాహితీ పీఠం నివాళి**

**బద్వేలు, నవంబరు 22 ప్రభాతవార్త :**



సంగీత శాస్త్రంలోని అన్ని విభాగాలలో పాండిత్యం గల సంగీత శిఖరం డా॥ పద్మభూషణ్ మంగళంపల్లి బాల మురళీకృష్ణ అని మహా కవయిత్రి, మొల్ల సాహితీపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్ డా॥ గానుగపెంట హనుమంతరావు నివాళులర్పించారు. నగరంలోని మొల్ల సాహితీ పీఠం కార్యాలయంలో మంగళంపల్లి 7వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. బాల్యంలోనే సంగీతం సాధన చేసిన బాలమురళీకృష్ణ ప్రపంచ వ్యాప్తంగా 25 వేల కచేరీలు చేశారన్నారు. 1930 జులై 6న జన్మించిన బాలమురళీకృష్ణ 2016 నవంబరు 22న మరణించిన ప్రఖ్యాత వాగ్గేయకారుడని నివాళులర్పించారు.

